తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

26 అక్టోబర్ 2026



Follow :



## న్యూఢిల్లీలో స్కూల్ లీడర్షిప్ 2026 సన్మానం

### అవార్డ్స్ గ్రహీత వీణవంక మండల విద్యాధికారి శోభారాణి

**వీణవంక అక్టోబర్ 25(జనంసాక్షి) :** వీణవంక స్కూల్ సన్మాన అవార్డు న్యూఢిల్లీ నందు లోడీ రోడ్డు నందుగల సిడి దేశ్ముఖ్ ఆడిటోరియం నందు ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ లో వరల్డ్ అలియన్స్ స్కూల్ ప్రిన్సిపల్స్ జౌరాా వారి ఆధ్వర్యంలో ఇండియా స్కూల్ లీడర్షిప్ సమితి అవార్డ్స్ 2026మండలంలోని మామిడాలపల్లి స్కూల్ ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి శోభారాణి అవార్డు అందుకున్నారు.న్యూఢిల్లీలో ఈ అవార్డుతో చాలా ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ప్రముఖ ఇన్నోవేటర్ డాక్టర్ రిసానా వర్జినియా అమెరికా, డాక్టర్ రవి స్వామి నేపాల్,ఐఐటి ప్రొఫెసర్ నీల్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది.ఈ అవార్డును అందుకున్నందుకు వీణవంక మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం అభినందించారు అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాధికారి శోభారాణి మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి సహాయ సహకారాలతో ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని,వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అద్వైత ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఘనంగా 'శ్రీ రామ దివ్య నాట్య సమర్పణ'

### సుమారు 800 మంది కూచిపూడి కళాకారులతో ప్రపంచ రికార్డు సాధన

### ఆత్మీయ అతిథిగా సీనియర్ నటుడు 'సుమన్ తల్వార్

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 25 ( జనంసాక్షి ) :** అద్వైత ఆర్ట్స్ అకాడమి అధినేత, ప్రముఖ సింగర్ ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్తర కూచిపూడి బృంద నాట్య కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తయింది. "జై శ్రీ రామ్.. జై జై శ్రీ రామ్" అనే భక్తి నినాదాలతో వేదిక పరిసరాలన్నీ మారుమోగాయి. శ్రీరాముడి దివ్య లీలలను కీర్తిస్తూ సుమారు 800 మందికి పైగా కూచిపూడి నృత్య కళాకారులు ఏకకాలంలో చేసిన ఈ నాట్య ప్రదర్శన ప్రపంచ రికార్డుల సాధన దిశగా విశేషంగా ఆకట్టుకుంది. ఈ మహోత్తర కార్యక్రమానికి ముఖ్య అభ్యర్థన మేరకు ఆత్మీయ అతిథిగా నిరాడంబరుడు, నిగర్వి, స్నేహశీలి, వెండితెరపై శ్రీరాముడిగా అలరించిన ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్



హాజరయ్యారు. ఆయనకు నాట్య గురువులు, కూచిపూడి కళాకారులు సాంప్రదాయబద్ధంగా, అత్యంత ఘనంగా స్వాగతం పలికారు. సుమన్ రాకతో వేదికపై ఉన్న కళాకారులలో మరియు



ప్రేక్షకుల హృదయాలలో వర్ణించ లేని ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమానికి దాదాపు 6,000 మందికి పైగా ప్రేక్షకులు హాజరై, కళాకారుల అద్భుత ప్రదర్శనను తిలకిస్తూ ఆనందోత్సాహాల మధ్య ఓలలాడారు. జనసంద్రంగా మారిన ప్రాంగణం అంతా భక్తిపారవశ్యంతో నిండిపో యింది. ఈ సందర్భంగా సింగర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను మరియు కూచిపూడి నృత్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని తలపెట్టాము. కళాకారుల కృషి, నృత్య గురువుల మార్గదర్శకత్వం, మరియు సుమన్ తల్వార్ లాంటి గొప్ప నటుడి సమక్షం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాట్య గురువులు, విశిష్ట అతిథులు అద్వైత ఆర్ట్స్ అకాడమి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు మరో పోరాటం తప్పదు

### ఓట్ల తొలగింపుపై ఏఐసీసీ అబ్జర్వర్ శరత్ జీ ఆగ్రహం




**సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25 (జనంసాక్షి):** దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు మరో పోరాటం తప్పదని ఎస్ఐఆర్ ఉమ్మడి జిల్లా పరిశీలకుడు, ఏఐసీసీ అబ్జర్వర్ శరత్ జీ అన్నారు. దేశంలో కోట్లాది మంది ఓటర్ల హక్కులను దెబ్బతీసే విధంగా ఓట్ల తొలగింపు జరుగుతోందని, దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లుతోందని ఆయన విమర్శించారు. సిరిసిల్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో శరత్ జీ మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించబడిందని, ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని పేర్కొన్నారు. అయితే, ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గత మహారాష్ట్ర ఎన్నికలతో పాటు కర్ణాటకలోనూ ఓటర్ల జాబితాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, వేల సంఖ్యలో నకిలీ ఓట్లు చేర్చారని శరత్ జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం, ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాల్లో అక్రమాలపై గతం నుంచే పోరాటం చేస్తున్నారని, అప్పట్లో ఆయన లేవనెత్తిన అంశాలను ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం ఆ ఆరోపణలపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే 30 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపించారు. అమెరికా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయని, అక్కడ బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ నిర్వహించే విధానాలు కూడా ఉన్నాయని శరత్ జీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ అంశంపై ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యతతో స్పందించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజ్యాంగబద్ధంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటం ఇక్కడితో ఆగదని స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో వివిధ పార్టీలతో కలిసి భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ పోరాట బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకుంటారని శరత్ జీ అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ పార్లమెంట్ ఇన్‌చార్జి కూన శ్రీశైలం గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూరదేవరాజు, తుమ్మ మధు, ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య, ఆడెపు చంద్రకళ, పండుగ ప్రదీప్, షేక్ రియాజ్, దేవానందం, కూరపాటి శ్రీశైలం, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్‌కు జిల్లా క్రీడాకారులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనంసాక్షి :** రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం సుభాష్‌నగర్‌లోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 150 మంది బాలబాలికలు పాల్గొన్నారు.4-6, 6-8, 8-10, 10-12, 12-15, 15-18 సంవత్సరాల వయో విభాగాల్లో పోటీలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు వచ్చే నెలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. రామచందర్ తెలిపారు.

**విజేతలకు బహుమతుల ప్రదానం :** పోటీల ముగింపు కార్యక్రమానికి జిల్లా యువజన, క్రీడల అధికారి పవన్ కుమార్, డాక్టర్ వినయ్ ధన్‌పాల్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మీసాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ రాజేంద్రప్రసాద్, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. గంగాధర్, సీనియర్ స్కేటింగ్ క్రీడాకారుడు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా స్కేటింగ్ కోచ్‌లు కే. గణేష్, కే. శంకర్, కే. సాయికుమార్, ఏ. జయరాంతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## కుటుంబ కలహాలతో బ్రిడ్జిపై నుండి దూకిన యువకుడు

**జనం సాక్షి అక్టోబర్ 25 గాంధారి:**కుటుంబ కలహాలతో బ్రిడ్జిపై నుంచి యువకుడు కిందకు దూకడం జరిగింది అయితే చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన అంజయ్య కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాదులో పొట్ట కూటి కోసం వెళ్లి అంజయ్య స్కూల్ బస్సు నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఈ మధ్య తరచు భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తడంతో భార్య గాంధారి పోలీస్ స్టేషన్ కు అతని తమ్మునితో కలిసి తీసుకొని వచ్చింది. పోలీసులు మాట్లాడుకోమని చెప్పగా ఇంతలోనే అంజయ్య కామారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై కల బ్రిడ్జిపై నుండి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు. దీంతో స్పందించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేయగా స్థానిక అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ అంబులెన్స్ లో మెరుగైన చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పీఎం శ్రీ హైస్కూల్ అంతర్ పాఠశాల క్విజ్‌లో మానస్వికి మూడో బహుమతి




**సిరికొండ, అక్టోబర్ 25 జనం సాక్షి:** నిజామాబాద్‌లో శనివారం నిర్వహించిన పీఎం శ్రీ హైస్కూల్ అంతర్ పాఠశాల క్విజ్ పోటీల్లో సిరికొండ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని కె. మానస్వి మూడో బహుమతి సాధించింది. మొత్తం 29 పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చింది.నిజామాబాద్‌లోని ఎస్ఎన్‌వీపీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో మానస్వి విజయం సాధించడంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, తార్కిక ఆలోచన, సమయస్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. మానస్వి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులను అభినందించారు.

## శాస్త్రి నగర్ గుట్టల్లో అడ్డూ అదుపు లేకుండా మొరం తవ్వకాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనంసాక్షి:**నిజామాబాద్ జిల్లా శాస్త్రి నగర్ గుట్టల్లో అడ్డూ అదుపు లేకుండా అక్రమ మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి, కొందరు కాంట్రాక్టర్ లు మొరం తవ్వకాలు జరిపి చుట్టు పక్కల రోడ్లకు బిల్డింగ్ కాంట్రాక్టర్ లకు అమ్ముకుంటున్నారు. దీంతో విలువైన అటవీ ప్రాంతాలు నాశన మవుతున్నాయని, కొందరు బ్లాస్టింగ్ జరపడంతో ఇంటి గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయని సర్పంచ్ అమలాన్ వివరించారు.ఇలాంటివారిపై ప్రభుత్వ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ఈ బ్లాస్టింగ్ చేయడం వల్ల మంచి మంచి ఇండ్లు దెబ్బ తింటున్నాయని , వెంటనే జిల్లా కలెక్టర్, గ్రామాన్ని సందర్శించి పగుళ్లను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మల్కా పూర్ ఏ,గుండారం, మల్లారం శివారు ప్రాంతాల్లో కూడా మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నట్లు స్థానికులు వివరించారు

## అల్లిపూర్ లో ఉచిత వైద్య శిబిరం



**రాయికల్ అక్టోబర్ జనం సాక్షి :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ యెనుగందుల నరేష్ చర్మవ్యాధుల నిపుణులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరంలో దాదాపు 200 మంది పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి అల్లీపూర్ పద్మశాలి సేవా సంఘం శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల సతీష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, ఉపాధ్యక్షులు సిరిపురపు ఆనంద్, అనుమల్ల మల్లేశం, రాజ్ కుమార్, రాజేందర్, సతీష్ మిట్టపల్లి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## 55వ డివిజన్‌లో ఘనంగా 'మన్ కీ బాత్' కార్యక్రమం



**కరీంనగర్, క్రైమ్అ క్టోబర్ 25 ( జనంసాక్షి )** :కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 55వ డివిజన్ కార్పొరేటర్ గుగ్గిళపు మంజుల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలతో పంచుకున్న స్ఫూర్తిదాయక సందేశాలను డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా ఆలకించారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ ఇంచార్జులు ఎర్రోజ్ రఘు కుమార్, బింగి వేణు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే వివిధ బూత్‌ల అధ్యక్షులు ముత్తుజు నిఖిల్ ఓదెల నిరంజన్ జాగిరి రాజు , గడ్డం ఉదయ్ పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు వివిధ రంగాల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన అంశాలు ప్రజలకు ఎంతో స్ఫూర్తినిస్తాయని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కరీంనగర్ పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం ప్రారంభం



**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 26 ( జనంసాక్షి )** :లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ , జిల్లా 320జి పరిధిలో నిర్వహిస్తున్న రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం శనివారం కరీంనగర్‌లోని మంకమ్మతోట పరమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. అక్టోబర్ 24, 25 తేదీలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ లయన్ మోరా భద్రేశం శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల నైపుణ్యాల పెంపునకు, విద్యార్థుల్లో మంచి విలువలు మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడానికి లయన్స్ సంస్థ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన పాల్గొనడం మరింత ప్రోత్సహించింది.ఈ కార్యక్రమానికి పీడీజీ లయన్ చిదుర సురేష్, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ వల్లా కృష్ణ హరి, జిల్లా క్యాబినెట్ కోశాధికారి లయన్ కొల్లూరి ఆనందం, పరమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ప్రసాద్ రావు , జిల్లా మెంటర్ లయన్ సింగంరాజు, రీజియన్ చైర్మన్ లయన్ శంకర్ ప్రసాద్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ ముక్క శరత్ కృష్ణ, లయన్స్ క్వెస్ట్ శిక్షకురాలు లయన్ కొండపల్లి రేణుక తదితర ప్రముఖులు, లయన్స్ సభ్యులు, విద్యారంగ ప్రతినిధులు హాజరయ్యారు.లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భావోద్వేగ సమతుల్యత, సానుకూల సంబంధాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సామాజిక బాధ్యత వంటి కీలక జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ రెండు రోజుల శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులకు విద్యార్థుల మానసిక, సామాజిక, విద్యా వికాసానికి తోడ్పడే ఆచరణాత్మక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు అమూల్యమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తూ, లయన్స్ క్వెస్ట్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు చేయడానికి విశేషంగా కృషి చేస్తున్న పరమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ప్రసాద్ రావు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో, విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడటంలో ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు విశేష చొరవ చూపిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షులు లయన్ మైదం శివకాంత్ నాయకత్వాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన క్లబ్ కార్యదర్శి లయన్ బట్టు వినోద్ కోశాధికారి లయన్ మెతుకు చైతన్య సేవలను కూడా ప్రశంసించారు.విద్యారంగం ద్వారా సమాజ సేవ చేయడం, ఉపాధ్యాయులను శక్తివంతం చేయడం, విద్యార్థుల్లో మంచి వ్యక్తిత్వాన్ని మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడం తమ లక్ష్యమని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు తెలిపారు.ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించాలనే సంకల్పంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వివరించారు.ఉపాధ్యాయులకు సాధికారత భావి తరాలకు బలమైన పునాది అనే ఆశయంతో లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు కరువు.. దళారుల దందాతో రైతుకు నష్టం!

### రూ.3,200 నుంచి రూ.2,900కు పడిపోయిన పచ్చి వడ్ల ధర.. 4.5 కిలోల తరుగు పేరుతో అదనపు కోత



**సిరికొండ, అక్టోబర్ 25 (జనం సాక్షి):**సిరికొండ మండలంలో దళారుల వ్యవస్థ రైతుల పాలిట శాపంగా మారుతోంది. పంట కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే అదనుగా దళారులు పచ్చి వడ్ల ధరలను తగ్గించడంతో పాటు 4.5 కిలోల తరుగు విధిస్తుండటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దసరా తర్వాత ధరల పతనం!**

మొన్నటి వరకు క్వింటాల్ పచ్చి వడ్లకు రూ.3,200 వరకు ధర పలకగా, ప్రస్తుతం రూ.2,900కే కొనుగోలు చేస్తామని దళారులు చెబుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. దసరా వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు పండుగ తర్వాత ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు ధర తగ్గింపు, మరోవైపు 4.5 కిలోల తరుగు విధింపుతో రైతులకు చేతికి అందే మొత్తం మరింత తగ్గిపోతోంది.

**తరుగు పేరుతో మరింత నష్టం!**

క్వింటాల్ పచ్చి వడ్లకు రూ.2,900 ధర నిర్ణయించి, అందులో 4.5 కిలోల తరుగు విధిస్తే రైతుకు చేతికి మిగిలే మొత్తం సుమారు రూ.2,750 మాత్రమేనని రైతులు చెబుతున్నారు. దీనికి అదనంగా ఇతర కోతలు లేదా చార్జీలు విధిస్తే చేతికి అందే మొత్తం మరింత తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడి, ఆరుగాలం చేసిన శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని వాపోతున్నారు.

**కొనుగోలు కేంద్రాలు లేక దళారులదే ఆధిపత్యం!**

పంట కోతలు ప్రారంభమై నెల రోజులు గడిచినా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి రాకపోవడంతో రైతులకు ప్రత్యామ్నాయ మార్గం లేకుండా పోయింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైతే తమ ధాన్యాన్ని విక్రయించి మెరుగైన ధర పొందవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు నిర్ణయించిన ధరకే ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మిల్లర్లతో కొందరు దళారులు కుమ్మక్కై కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిషన్లకు ఆశపడి రైతులకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో పుట్టగొడుగుల్లా దళారులు పుట్టుకొస్తున్నా, రైతులకు న్యాయమైన ధర అందించే విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కొన్ని రకాల వడ్లకే కొనుగోళ్లా?**

దళారులు కేవలం కేఎన్ఎం-1638 రకం వడ్లను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. మిగతా రకాల వడ్లు పండించిన రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ శాస్త్రవేత్త డాక్టర్ ఫయాజ్ పరిశోధించి విడుదల చేసిన డీఆర్ఆర్ ధాన్-75 రకాన్ని ప్రభుత్వంపై నమ్మకంతో పెద్దవాల్గోట్ గ్రామంలో రైతులు దాదాపు 100 ఎకరాల్లో సాగు చేశారు. అయితే ఈ రకం వడ్లను పండించిన రైతుల ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.పంట చేతికొచ్చిన సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. ధరల తగ్గింపు, తరుగు కోతలతో నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని రైతులు కోరుతున్నారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి, అన్ని రకాల ధాన్యాల కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తరుగు పేరుతో జరుగుతున్న కోతలపై కూడా అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర దక్కకపోతే సాగు ఎలా కొనసాగించాలనే ప్రశ్న అన్నదాతలను వేధిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ నాయకుడు తలకట్ల సాగర్ రెడ్డి, మండల రైతులు కోరుతున్నారు.

# అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి



### పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సైకిల్ బైక్ ర్యాలీ నిర్వహించిన అదనపు పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 21 అక్టోబర్ 2026 (పోలీసు ఫ్లాగ్ డే) ను పురస్కరిశీచుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో " సైకిల్ / బైక్ ర్యాలీ " కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు అదనపు డి. సి. పి ( అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. సైకిల్ / బైక్ ర్యాలీ ఉదయం 8 గంటలకు పూలాంగ్ చౌరస్తా నుండి అదనపు పోలీస్ కమిషనర్ ఎన్. శుభం ప్రకాష్ జండాఊపి ప్రారంభించడం జరిగింది.పూలాంగ్ చౌరస్తా నుండి ప్రారంభమై ఈ ర్యాలీ ప్రగతి హాస్పిటల్ - ఎల్ఐసి చౌరస్తా - కోర్టు చౌరస్తా - ఎన్టీఆర్ చౌరస్తా పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎందరో పోలీస్ సిబ్బంది అంతర్గత భద్రత కాపాడటానికి నక్సలైట్లు , మతపరమైన విభజన శక్తులు , ఇతర సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ నేరాల అరికట్టడం , మాదక ద్రవ్యాల అణచివేయడానికి , మహిళ భద్రతకు , తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. వీరి త్యాగాల వల్లనే ఈ రోజు దేశం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ కమిషనరేటు లో ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ నేల చెరగని ముద్ర వేసిందని అన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని , ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న , వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా పోలీసు కుటుంబాలను పరమర్శించినట్లు తెలిపారు. మన పోలీసులు ఒకటే కుటుంబం వారు వేసుకున్న యూనిఫాం అందరికీ గర్వకారణమని వారి త్యాగాల వల్ల నేడు మనం గర్వంగా బతుకుతున్నామని కొనియాడారు. ఈ దేశం కోసం న్యాయం కోసం , ఎప్పటికీ తలవంచకుండా పక్షపాతం లేకుండా , సేవా చేయడానికి మన హృదయలతో ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో సి.ఐలు , రిజర్వు ఇన్స్ పెక్టర్లు , ఎస్.ఐలు , ఆర్.ఎస్.ఐలు , ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కీ బాత్ సామాన్యుల విజయగాథలకు జాతీయ వేదిక



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:**సామాన్యుల విజయ గాథలకు జాతీయవేదికగా "మన్ కీ బాత్" నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం దేశ ప్రధాని నరేంద్రమోదీ'మన్ కీ బాత్' 139వ ఎపిసోడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ ప్రజలకు కృషి, సేవా స్ఫూర్తి, ఆవిష్కరణలు, దేశీయ ప్రతిభను దేశవ్యాప్తంగా పరిచయం చేయడం కార్యక్రమ ప్రత్యేకత అని తెలిపారు. 12 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న మన్ కీ బాత్ ప్రజలకు, ప్రధానమంత్రికి మధ్య ఒక ఆత్మీయ వారధిగా నిలిచిందన్నారు. ఈ ఎపిసోడ్ లో పంజాబ్‌లోని మాల్వా ప్రాంతంలో సహజ పత్తి సాగును ప్రోత్సహిస్తున్న 'నవ్-త్రింజన్' కార్యక్రమాన్ని ప్రధాని ప్రశంసించడం విశేషమని పేర్కొన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించడంతో పాటు, చేనేత నైపుణ్యాలను భావితరాలకు అందించడం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలు ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని వివరించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని హేవల్ నదిని పునరుజ్జీవింపజేయడానికి స్థానిక ప్రజలు, అధికారులు కలిసి చేపట్టిన వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, మొక్కల పెంపకం కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించడం పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తోందన్నారు.రాబోయే దీపావళి పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారులు తయారు చేసిన స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని ఇచ్చిన పిలుపు ప్రతి భారతీయుడు ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.'మన్ కీ బాత్' కేవలం రేడియో కార్యక్రమం మాత్రమే కాదని,దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను కోట్లాది మందికి పరిచయం చేసే గొప్ప వేదిక అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుధీర్, నాయకులు పవన్ ముందడ, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షులుగా ఇరుగురాల పరమేశ్వర్



**కమాన్ పూర్, అక్టోబర్ 25, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షులు నాగవెల్లి జ్యోతి మహేష్ ఆదేశానుసారం పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జి తప్పట్ల మోహన్, మంథని నియోజక వర్గ ఇన్చార్జి సంతోష్ కుమార్ సోప్పరి ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల వార్డు మెంబర్స్ ఫోరం తో పాటు మహిళ వార్డు సభ్యుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షులుగా ఇరుగురాల పరమేశ్వర్, మహిళ మండల అధ్యక్షురాలిగా బత్తిని నాగమణి లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ క్షేత్రంలోని ఫంక్షన్ హాల్ లో వార్డు సభ్యుల మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఇరుగురాల పరమేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిట్ట సందీప్, గౌరవ అధ్యక్షులుగా దామెర దేవయ్య, గౌరవ సలహాదారుగా గడ్డి సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా మీరాల రాజు, బోడ రవీందర్, గుంజపడుగు నవీన్, బిల్ల వెంకటేష్,సలేంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శులుగా కోయ్యాడ కుమార్, భోగే రవితేజ, మహిళ మండల అధ్యక్షురాలిగా బత్తిని నాగమణి, మహిళ విభాగం ఉపాధ్యక్షురాలుగా గరిగంటి పద్మ, అంతర్పుల రాజమ్మ, మోర అనూష, ప్రధాన కార్యదర్శులుగా గాదె లత, కురుమ శిరీష లతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఇరుగురాల పరమేశ్వర్ మాట్లాడుతూ.. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, వార్డు సభ్యుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## సహకార వ్యవసాయ సంఘం చైర్మన్ వెంకటకు సన్మానం



**గంభీరావుపేట, అక్టోబర్ 25 జనం సాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల సహకార వ్యవసాయ సంఘం చైర్మన్ వేశాల వెంకటను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వేశాల వెంకట మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరితో సమన్వయంతో కలిసి పనిచేస్తానని, సహకార వ్యవసాయ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేశాల పెద్ద రామచంద్రం, వేశాల అంజయ్య, వేశాల రమేష్, వేశాల చిన్న రామచంద్రం, వేశాల దేవయ్య, చిట్టెంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ.వన్ ఏరియా ఓసిపి-ఫైవ్ వరుస విజయాలు సాధిస్తోంది

### ఒకే రోజు 14,616 టన్నుల బొగ్గు డిస్పాచ్




**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఓసీపీ-5 - వరుస రికార్డులతో దూసుకుపోతూ మరో రికార్డును నెలకొల్పింది - రికార్డు స్థాయి బొగ్గు రవాణా చేసింది.ఒకే రోజులో 14,616 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేసింది.ఈ నెల 24న ఒకే రోజులో 9,666 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యానికి గాను, ఏకంగా 14,616 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించింది.లక్ష్యానికి మించి బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించడం పట్ల ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన గని అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యూనియన్ ప్రతినిధులను, కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఉత్పత్తి, రవాణా లక్ష్యాల సాధనలో సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ విజయానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రమేష్, ఎస్ఓఎం. డి. రమేష్ బాబు, అదనపు మేనేజర్ గంధం రాములు, ప్రాజెక్టు ఇంజనీర్ పి. శైలేంద్ర కుమార్ , పిట్ సెక్రటరీ జి. ప్రభుదాస్‌తో పాటు గని సిబ్బంది సమన్వయంతో చేసిన కృషి దోహదపడింది.

## కూర్ర ధరణి ని శాలువతో సన్మానించిన కేటీఆర్



**ముస్తాబాద్ అక్టోబర్ 25 (జనం సాక్షి)**కుర్ర ధరణిని శాలవా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రి కుమార్తె ధరణి నిరుపేద కుటుంబం తల్లిదండ్రులు చేసినటువంటి కష్టం చూసి తల్లిదండ్రుల కల నెరవేర్చాలని ఒక సంకల్పంతో చిన్నప్పటినుండి పుట్టిన ఊరిలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదువు పూర్తి చేసుకొని నిరుపేద ప్రజలకు న్యాయం చేయాలని ఒక పట్టుదలతో ఎల్ఎల్బి పూర్తి చేసి పట్టా తీసుకున్నందుకు చాలా సంతోష తగ్గ విజయం అన్నారు.

## రైల్వే ప్రయాణికుడి మొబైల్ ఫోన్ చోరీ కేసును ఛేదించిన నిజామాబాద్ రైల్వే పోలీసులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:**శనివారం రాత్రి 9 గంటల సమయంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నంబర్ 1పై నిజామాబాద్ రైల్వే పోలీసు సిబ్బంది, ఆర్ పి ఎఫ్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా, జి. సాయినాథ్ అనే వ్యక్తి వయస్సు 39 అనుమానాస్పదంగా కనిపించడంతో అతనిని అదుపులోకి తీసుకొని ౘూూ నిజామాబాద్‌కు తరలించి విచారించారు.విచారణలో, సదరు వ్యక్తి నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 204/2026, సెక్షన్ 305(ఏ) దీఙా కేసులో చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది. అతని వద్ద నుండి సుమారు రూ.15,000/- విలువ గల ౘూూ ఖీ21ం ౖాతీశీ మొబైల్ ఫోన్, సిమ్ నంబర్ 8520850188, ×వీజు× నంబర్లు 860489062273952, 860489062273945 స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు రైల్వే ఎస్సై సాయి రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరామర్శ



**అంతర్గాం, జనంసాక్షి :**రామగుండం హౌసింగ్ బోర్డుకు చెందిన ఇద్దరు యువకులు సాయి, అరవింద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరామర్శించారు. యువకుల మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తఫా, నాయకులు దిటి బాలరాజు, కార్పొరేటర్ ఈసంపల్లి అంజుల్,కార్పొరేటర్ దారంగుల కుమార్,రామగుండం పట్టణ అధ్యక్షుడు హరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**కరీంనగర్ యువ ర్యాలీని విజయవంతం చేయాలి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**ఇల్లంతకుంట, అక్టోబర్ 25 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి, దాచారం గ్రామాల్లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శక్తి కేంద్రాల వారీ టిఫిన్ బైఠక్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.మండల అధ్యక్షుడు భూమళ్ల అనిల్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశాల్లో పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ ర్యాలీలో ఇల్లంతకుంట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ, మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్, యువమోర్చా అధ్యక్షుడు మంత్రి అరుణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య రాజు, భూత్ అధ్యక్షుడు సుధగోని శ్రీకాంత్, సీనియర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జ్యోతి హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



**జగిత్యాల బ్యూరో అక్టోబర్ 25(జనం సాక్షి):**జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని కట్ల వాసవి అండర్--17 బాక్సింగ్ విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా ఉప్పల్‌లోని ఐ.ఎ. బాక్సింగ్ అకాడమీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననుంది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరిచరణ్ రావు వాసవిని అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా విద్యార్థినిని అభినందించారు.

## యజ్ఞవరాహ స్వామి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 02 వరకు




**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 25 ( జనంసాక్షి )**28న అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవంతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల్లో 29న ధ్వజారోహణం, శేష వాహన సేవ, 30న కల్యాణ మహోత్సవం, గరుడ సేవ నిర్వహించనున్నారు. 31న హనుమంత వాహన సేవ, మహాభిషేకం, ముత్యాల పందిరి సేవ, నవంబర్ 1న సూర్యప్రభ, గజ వాహన సేవలతో పాటు ప్రత్యేక పూజలు జరగనున్నాయి. నవంబర్ 2న రథోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం, పుష్పయాగంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

## 6వ డివిజన్ బొమ్మకల్ రామాలయం వద్ద బోర్ మోటార్ ఏర్పాటు



**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 25 ( జనంసాక్షి ) :** బొమ్మకల్ రామాలయం గుడి వద్ద బోర్ మోటార్ కావాలని ఆలయ కమిటీ మరియు స్థానికులు కోరగా, వెంటనే స్పందించి మేయర్ కొలగాని శ్రీనివాస్ తో చర్చించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి బోర్ మోటార్ ఏర్పాటు చేయించి ప్రారంభించిన కార్పొరేటర్ మ్యాకల వెంకటేష్ భక్తుల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజాసేవలో ముందుంటున్న కార్పొరేటర్ కి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు బీరం ఆంజనేయులు,తోట రాజేందర్,ఆసిరి ప్రకాష్, కాల్వ రాంచంద్రం,గోలి పర్వరాం,కాల్వ మల్లేశం,గాలిపెల్లి నారాయణ,గాండ్ల శ్రీనివాస్,వరాల శ్రీనివాస్,కాల్వ శశి,గోస్కుల రవి,కామ అంజిబాబు, పాదం సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం



**ఇల్లందకుంట, అక్టోబర్ 25 (జనం సాక్షి):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పోలీసు సిబ్బందికి ఆయురారోగ్యాలు, ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంతో పాటు సిరిసేడు చర్చి, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అమరవీరుల కుటుంబాల సంక్షేమం, పోలీసు సిబ్బంది శ్రేయస్సు, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ధర్మపురి బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన

**రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక సౌకర్యాల కల్పన**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రూ. 13 వేల కోట్ల మేర లబ్ది**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**జగిత్యాల బ్యూరో అక్టోబర్ 25(జనం సాక్షి):**ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రాజెక్టులో భాగంగా రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ, సీసీ పేవ్‌మెంట్, గ్రానైట్ ఫ్లోరింగ్, భవనానికి ఏసీపీ క్లాడింగ్, కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు, రూఫ్ స్లాబ్, సీలింగ్ మరమ్మతులు చేపట్టనున్నారు. అదేవిధంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి, పెయింటింగ్, పల్లపు ప్రాంతాల్లో కంకర వేయడం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుదీకరణ, పంప్‌సెట్‌తో కూడిన బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం.. ఆర్టీసీ సేవల విస్తరణ

**ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 360 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా మహిళలకు దాదాపు రూ. 13 వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు విస్తరించడంతోపాటు బాసర, భద్రాచలం, ధర్మపురి, గూడెం, కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ధర్మపురి నుంచి ముంబైకి ఏసీ బస్సు నడిపే ప్రతిపాదనను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

**ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటుకు చర్యలు**

1993లో ప్రారంభమైన ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరినట్లు వెల్లడించారు.

**పుష్కరాల అభివృద్ధికి రూ. 226 కోట్లు**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాలు, ఘాట్లు, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 10 కోట్లు, పుష్కర ఘాట్లు, బైపాస్ రహదారులు తదితర అభివృద్ధి పనులకు సుమారు రూ. 226 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, బస్‌స్టేషన్ ఆధునీకరణతో వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఆలయాలు, ఘాట్లు, రహదారుల అభివృద్ధితో పుష్కరాల సమయంలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేపట్టి, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వర్షపు నీటి పారుదల వంటి సదుపాయాలు సక్రమంగా అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ దినేష్,ఆర్.టి.సి. అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మరణంలోనూ మానవత్వం.. పీటీ స్వామి నేత్రదానంతో ఇద్దరికి చూపు

**విషాదంలోనూ ఆదర్శ నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులు**

**అంతిమ యాత్రకు భారీగా తరలివచ్చిన ప్రముఖులు**

**వృద్ధాశ్రమంలోని పెద్దదిక్కు మృతితో కన్నీరుమున్నీరైన వృద్ధులు**



**గోదావరిఖని, జనంసాక్షి :**రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన విషాదంలోనూ మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలనే గొప్ప నిర్ణయాన్ని ఆ కుటుంబం తీసుకుంది. వాణి విద్యా విహార్ హైస్కూల్ వ్యవస్థాపకులు, వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, టీబీజీకేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీ స్వామి (80) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పుట్టెడు దుఃఖంలోనూ ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. ఆదివారం సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సాంకేతిక నిపుణుడు ప్రదీప్ నాయక్ సహకారంతో హైదరాబాద్‌కు తరలించారు. స్వామి మరణంతో ఏర్పడిన శూన్యాన్ని పూడ్చలేకపోయినా.. ఆయన కళ్ల ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నిండనున్నాయి.

**పెద్దదిక్కును కోల్పోయిన వృద్ధులు**

వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులు పీటీ స్వామి పార్థివదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. తమ ఆరోగ్య, క్షేమాలను పట్టించుకుంటూ పెద్దకొడుకులా ఆదరించిన వ్యక్తి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఆశ్రమ అధ్యక్షుడిగా వృద్ధులకు అండగా నిలిచిన ఆయన ఇక లేరనే విషయాన్ని తట్టుకోలేక విలపించారు.

**వివిధ రంగాల్లో పిటిస్వామి విశేష సేవలు:**

పీటీ స్వామి విద్యా, సామాజిక, రాజకీయ, కార్మిక రంగాల్లో విశేష సేవలందించారు. వాణి విద్యా విహార్ హైస్కూల్‌ను స్థాపించడం తోపాటు ఈశ్వర కృప వృద్ధాశ్రమం ద్వారా వృద్ధుల సేవలో భాగస్వాములయ్యారు.

**అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన ప్రముఖులు:**

పీటీ స్వామి అంతిమయాత్రలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, డీసీపీ రామ్‌రెడ్డి, ఏసీపీ రమేష్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వంశీ, స్వచంద సంఘాల ముఖ్య సలహాదారులు దయానంద్ గాంధీ, నాయకులు కౌశిక హరి, వ్యా హరీష్, మిరియాల రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్య తదితరులు నివాళులర్పించారు. పలువురు కార్పొరేటర్లు, దుర్గానగర్ అసోసియేషన్ ప్రతినిధులు మంథని సంపత్, రాజేశ్వర్‌రావు, సింగరేణి శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు. కాగా, మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య డప్పు కొట్టి స్వామికి నివాళులర్పించారు.

**కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందనలు:**

తీవ్ర దుఃఖంలోనూ నేత్రదానానికి ముందుకొచ్చిన కుమారులు పి.ఎస్. అమరేందర్--రేఖ, పి. దీనదయాళ్--కిరణ్మయి, లవకువర్--లత, రిషిందర్--లక్ష్మి, కుమార్తె వాణి--అల్లుడు శ్రావణ్‌కుమార్‌తోపాటు మనుమలు, మనుమరాళ్ల నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వెల్దీ కవిత, అనంతరాములు, కేఎస్ వాసు తదితరులు అభినందించారు. మరణంలోనూ మానవత్వాన్ని చాటిన పీటీ స్వామి కుటుంబం.. నేత్రదానం ద్వారా మరొకరికి చూపునివ్వాలనే స్ఫూర్తిదాయక నిర్ణయంతో అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పరామర్శలు



**మంథని, అక్టోబర్ 25, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని దొంతులవాడలో ఆంధ్రజ్యోతి పత్రిక సీనియర్ రిపోర్టర్ పోతరాజు సమ్మయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి ఆదివారం సాయంత్రం మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పూలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బోయిన్ పేటలో సొల్ల లక్ష్మి ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పుట్ట శైలజ పరామర్శించారు.

# మాజీ ఎంపీపీని పరామర్శించిన డిసిసి కార్యదర్శి



**రామగిరి, అక్టోబర్ 25, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ పరామర్శించారు. ఇటీవల న్యూరో ప్రాబ్లంతో హైదరాబాదులోని ప్రముఖ చికిత్స కేంద్రంలో ట్రీట్మెంట్ తీసుకొని ఇటీవల సెంటనరి కాలనీలోని ఆయన స్వగృహంలోకి తిరిగి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మండల అధ్యక్షుడు బొంపల్లి రాజయ్య, కమాన్ పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి శవ శంకరయ్య, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవినాష్, ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్ కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు బిల్లా కృష్ణ తదితరులు తోట చంద్రయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని , అక్టోబర్ 25,(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని పట్టణానికి కు చెందిన పెండ్యాల రాంకుమార్ కు 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. రామ్ కుమార్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షల మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఆదివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# గుపన్‌పల్లిలో మహాలక్ష్మి పండగ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:**రూరల్ మండలం లోని గుపన్ పల్లి లో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పండగ ను ఘనంగా జరుపుకున్నారు. డప్పులు వాయిద్యాలతో మహిళలు బోనాలను ఎత్తుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలకు మేక పోతులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు ..గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షులు శేఖర్ , క్యాషియర్ అనిల్ కార్పొరేటర్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా అడ్డగుల భాస్కర్ గుప్తా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:** నిజామాబాద్ నగరంలోని వర్ని చౌరస్తా వద్ద గల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ముఖ్య నేతల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా అడ్డగుల భాస్కర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా రాంపల్లి రవీందర్, గౌరవ అధ్యక్షుడిగా అల్లాడి రవిని ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గానికి ఆర్యవైశ్య జిల్లా, పట్టణ సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, కోశాధికారి సీతారాం, ఐటీఐ హెల్త్ అండ్ వెల్త్ ప్రిన్సిపల్ గంగాదాస్, పీఈటీ వి. ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సైకిల్ శ్రీను నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# పశువుల దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ప్రజలకు సదాశివనగర్ పోలీసుల హెచ్చరిక

**సదాశివనగర్ అక్టోబర్ 25 (జనంసాక్షి):**కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, గాంధారి, సదాశివనగర్, పిట్లం మండలాల పరిధిలో ఆవుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సదాశివనగర్ పోలీసులు హెచ్చరించారు. బొలెరో దోస్త్ వంటి వాహనాలను వినియోగిస్తూ, వాహనాల రంగులు మారుస్తూ రాత్రివేళల్లో బహిరంగ ప్రదేశాల్లో వదిలేసిన ఆవులను దొంగిలిస్తున్నట్లు పోలీసులు ప్రజల దృష్టికి తీసుకొచ్చారు.పశు వుల యజమానులు రాత్రి సమయాల్లో ఆవులను బహిరంగ ప్రదేశాల్లో కట్టి వదిలేయకుండా, సురక్షితమైన ప్రదేశాల్లో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# అతిరధ మహారథుల ఆధ్వర్యంలో విజేత క్రికెట్ అకాడమీ ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:**విజేత క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం బొబ్బిలి నరసయ్య జెండా ఎగరవేయడం జరిగింది, చీణజూ సెకరెటరీ వెంకట్ రెడ్డి విశ్వోదయ కరస్పాండెంట్ జవహార్ బాబు అబ్బాపూర్ రవి లు క్రికెట్ నెట్ రిబ్బన్లు కట్ చేయడం జరిగింది. బ్యాంక్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు అకాడమీ లోగోను లాంచ్ చేసి అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మొదలు పెట్టుకోవడం జరిగింది.గతంలో ౖగానూ బోర్గాం(పి)పాఠశాలలో కొనసాగుతూ జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చే విధంగా ఈ అకాడమీ నుంచి ఎజూా స్టేట్ లెవెల్ మరియు స్కూల్ ౌా+ఖీ కి ఎంపికై ఆడిన వారు ఉన్నారు, విజేత క్రికెట్ అకాడమీ ప్రధాన లక్ష్యం భవిష్యత్తులో నిజామాబాద్ పట్టణంలో ఉన్న ప్రతిభవంతులను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి జిల్లా రాష్ట్ర అంతర్జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహించే విధంగా తీర్చి దిద్దడంమే ధ్యేయంగా పనిచేస్తుంది మరియు విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే అధునాతన పరికరాలతో కావాల్సిన వ్యాయామ వెసులుబాటుతో లివిశాలవంతమైనలి ప్రదేశం కోసం నూతన ప్రాంతంలోకి మార్చుకొని ఈరోజు అకాడమీని పున ప్రారంభం చేసుకోవడం జరిగింది. విజేత క్రికెట్ అకాడమీ అనేది సర్వీస్ ఓరియంటెడ్ కోసం పెట్టడం జరిగింది , కాబట్టి ఇక్కడ నామినల్ ఫీజులతో కేవలం ప్రతిభావంతులైన క్రీడాకారులకు చేయూతనివ్వడమే ధేయంగా విజేత క్రికెట్ అకాడమీ యొక్క ప్రధాన లక్ష్యం అని అకాడమీ అధ్యక్షులు ఆకుల నాగరాజు , జనరల్ సెక్రెటరీ మేత్రి రాజశేఖర్ కోశాధికారి సిలివేరు బాలసుబ్రమణ్యం లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, బ్యాంక్ కాలనీ అధ్యక్షులు వినోద్,కార్యదర్శి గణేష్, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ పిడి జిల్లా అధ్యక్షులు నాంచారి శ్రీనివాస్, ౧+పేట జిల్లా అధ్యక్షులు గోపి మరియు పిఈడి లు పిఈటి లు విజయ్, మోరే, ప్రవీణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# గోవుల ప్రాణరక్షణకు రెండు గో లిఫ్టింగ్ మిషన్లు అందుబాటులోకి

**గోసేవకులు,గోశాలలనిర్వాహకులుఉచితంగా వినియోగించుకోవచ్చు.**



**నిజామాబాదు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 జనం సాక్షి:** ప్రమాదాల్లో గాయపడి, ఎముకలు విరిగి నడవలేని స్థితిలో ఉన్న గోవులను రక్షించేందుకు గోకుల్ గోసేవా సమితి, గోరక్ష మిత్ర బృందం సంయుక్తంగా రెండు గో లిఫ్టింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. గోకుల్ గోసేవా సమితి అధ్యక్షుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో, ఘాజీ రెడ్డి హరీష్‌కు చెందిన గోరక్ష మిత్ర బృందం సహకారంతో ఈ మిషన్లను ఏర్పాటు చేశారు.ప్రమాదాలకు గురై నిలబడలేని పరిస్థితిలో ఉన్న గోవులను కేవలం మానవ శ్రమతో ఎక్కువసేపు నిలబెట్టడం సాధ్యం కాదని, అలాంటి గోవుల సంరక్షణలో ఈ మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన సందర్భాల్లో గోవులను లేపి నిలబెట్టేందుకు, వాటి సంరక్షణకు ఈ యంత్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ గోరక్ష ఇందూరు విభాగ్‌కు చెందిన దాత్రిక రమేష్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రముఖ్ రాజేశ్వర్ గుప్తా సమక్షంలో ఇందూరులోని రాజరాజేంద్ర చౌరస్తా హనుమాన్ మందిరం వద్ద గో లిఫ్టింగ్ మిషన్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాటిని ఇందూరు నగరంలో గోసేవకు అందుబాటులో ఉంచారు.గో సేవకులు, గో ప్రేమికులు, గోశాలల నిర్వాహకులు, గోవులను పెంచుకుంటున్న యజమానులు ఎక్కడైనా గోవుల రక్షణ కోసం ఈ మిషన్లు అవసరమైతే ఉచితంగా వినియోగించుకోవచ్చని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గోవుల ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.గోకుల్ గోసేవా సమితి, ఘాజీ రెడ్డి హరీష్ గోరక్ష మిత్ర బృందం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, గోమాత ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని గోప్రేమికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోకుల్ గోసేవా సమితి కోశాధికారి ఏ. బాలశేఖర్‌తో పాటు టీ. శ్రీనివాస్, కే. శంకర్, జీ. రాజశేఖర్, సీహెచ్. రవీందర్, పి. సతీష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ తరువాత ఈపీఎఫ్ డబ్బులను 12 నెలల వరకు ఇవ్వకపోవడం సరికాదు

## మల్లేష్



**బోధన్, అక్టోబర్ 25 ( జనంసాక్షి ) :** ఈపీఎఫ్ డబ్బులను కార్మికులు రిటైర్మెంట్ అయిన వెంటనే ఇవ్వకుండా 12 నెలల తర్వాత మాత్రమే చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం అనడం కార్మికులకు ద్రోహం చేయడమేనని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ అన్నారు. ఆదివారం నాడు బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ లో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో బి.మల్లేష్ మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు శ్రమ చేసి తమ వేతనాల నుండి ఈ పీ ఎఫ్ ఓ లో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (పీ.ఎఫ్ )ను కార్మికుల వాటా 10 శాతాన్ని,అంతే మొత్తంలో యజమాని వాటా ను కలిపి కార్మికుల పీఎఫ్ ఎకౌంటులలో జమ చేయడం జరుగుతుందని, కార్మికులు పని మానివేసిన వెంటనే అట్టి కార్మికుల పి.ఎఫ్ సొమ్మును విత్ డ్రా చేసుకోవడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం అంటే జూలై ఫస్ట్ 2026 నుంచి రాజీనామాలు చేసిన ఈపీఎఫ్ కార్మికులు 12 నెలల వరకు తమ పిఎఫ్ నిధిని తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ లో చట్ట సవరణలను చేసిందని ఇది కార్మికులకు నష్టం కలిగించే చర్య అని ఇది కార్మికులకు ఏమాత్రం ఉపయోగపడదని కార్పొరేట్ శక్తులకు కార్మికుల పిఎఫ్ డబ్బులను అప్పజెప్పే కుట్రేనని ఈ చర్యలను కార్మికులు సహించరని ఇప్పటివరకు ఏ ప్రకారమైతే కార్మికులు రిటర్మెంట్ అయిన వెంటనే తమ పిఎఫ్ డబ్బులను విత్ డ్రా చేసుకున్నారు అదే మాదిరిగా కొనసాగించాలని బి. మల్లేష్ కార్మికుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. మోడీ 2014లో కేంద్రంలో అధికారంలో వచ్చినప్పటినుండి పీఎఫ్ సొమ్మును బడా కార్పోరేట్లకు అప్పగిప్పే కుట్రలు చేస్తూనే ఉన్నాడు. దేశంలో 2014 లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపొంది మోడీ ప్రధానమంత్రి అయినప్పటి నుండి దేశంలోని కోట్లాదిమంది కష్టపడి తమ వేతనాల నుండి జమ చేసుకుంటున్నా ప్రావిడెంట్ ఫండ్ అంతే మొత్తంలో తమ యజమానుల నుండి జమ అవుతున్నటువంటి సొమ్ము ను ఏ విధంగానైనా బడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పాలని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలను చేస్తూ వస్తున్నదని బి. మల్లేష్ తెలిపారు. మొట్టమొదట 2015 లో కార్మికుల పిఎఫ్ నిధుల నుండి 5% షేర్ మార్కెట్లకు పెట్టుబడి పెట్టడం మొదలు పెట్టిందని దేశవ్యాప్తంగా కార్మిక లోకం నిరసనలు తెలిపిన ఏమాత్రం పట్టించుకోకుండా షేర్ మార్కెట్లో లాభాలు వస్తే అట్టి లాభాలను కార్మిక సంక్షేమం కోసం ఉపయోగిస్తామని చెప్పిందని కానీ కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే పనులు ఏమి చేయకపోను ఐదు శాతం నుండి నేడు 20 శాతానికి కార్మికుల సొమ్మును కట్ చేస్తుందని కార్మికుల సంక్షేమ పథకాలను రద్దు చేసిందని బి మల్లేష్ మండిపడ్డారు. ఈ సమావేశంలో గంగామణి, కె.లక్ష్మి, నాగమణి,ఏ. సుజాత, ఎం. సావిత్రి,జి. అనిత, సత్యవ్వ, జి. సుజాత, వి. సూర్యకళ,ఎస్. గంగమని తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం ఎక్కువకాలం నిలవదు

## కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా పంట పొలాలకు నీరందించాలి

## వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌తో పాటు నిరంతర సరఫరా చేయాలి : బండ రమేష్

**గంభీరావుపేట, అక్టోబర్ 25, జనం సాక్షి:** రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రభుత్వం ఎక్కువకాలం నిలవదని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్ అన్నారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీరు, విద్యుత్ సమస్యలపై ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. గతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరా చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుతం పంటల సాగుకు అవసరమైన విద్యుత్, సాగునీరు అందించడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడంపై ఆయన ప్రశ్నించారు. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వేసవికాలంలోనూ ఎగువ మానేరు ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరాకు చర్యలు చేపట్టారని బండ రమేష్ గుర్తుచేశారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన



కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలించి చెరువులను నింపడంతో పాటు రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గంభీరావుపేట మండలంలో ఎగువ మానేరు జలాశయంలోని నీటి నిల్వలు, స్థానిక చెరువుల్లో నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి నిల్వలు తగ్గినప్పుడు ఎత్తిపోతల పథకాల ద్వారా ఎగువ మానేరు జలాశయాన్ని నింపి, అక్కడి నుంచి వ్యవసాయానికి అవసరమైన నీటిని అందించేలా ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. గతంలో వేసవికాలంలోనూ ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని తరలించి ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టాలని బండ రమేష్ కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేసి, సాగునీటి కొరత లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిటి స్వామి మృతి బాధాకరం

## పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి

**గోదావరిఖని, జనంసాక్షి :** దివంగత పిటి స్వామి గత నాలుగు దశాబ్దాలుగా సన్నిహిత మిత్రుడు, సంగ సంస్కర్త, సమాజానికి మేలు చేయాలని భావజాలం గల వ్యక్తి అని పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి అన్నారు. ఎన్టీ రామారావు ప్రభుత్వంలో పిటి స్వామికి సిరిసిల్ల సెస్ సంస్థ కు చైర్మన్ గా నియమించడానికి గా తోడ్పాటు అందించాము. ఆ పదవిని ఆయన పారదర్శకంగా నిర్వహించారు . ప్రస్తుతం గోదావరిఖనిలో ఒక వృద్ధాశ్రయాన్ని ప్రారంభించి వృద్ధులకు ఉచిత భోజనము, తదితర సదుపాయాలు కల్పించటంలో నిమగ్నమైన సమయములో అకస్మాత్తుగా మరణించడం భాధకరం అని పేర్కొన్నారు. ఆయన మృతికి మనస్పూర్తి గా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాను అని పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గొట్టే భూపతి తెలిపారు.

# ఐఎంఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్.అంకం సుధాకర్



**జమ్మికుంట, అక్టోబర్ 25 (జనం సాక్షి):** ఐఎంఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా డాక్టర్ అంకం సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గతంలో జమ్మికుంట, హుజురాబాద్ ఐఎంఏ అధ్యక్షునిగా పని చేసి ప్రజల మన్ననలు అందుకున్నానని,తరువాత రాష్ట్ర ఐఎంఏ ప్రతినిధుల అభ్యర్థన మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పోటీలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యానన్నారు. దీనితో తన బాధ్యత మరింత పెరిగిందని అదేవిధంగా బ్రాంచ్ కార్యకలాపాలను మెరుగు పరచడమే కాకుండ రాష్ట్ర కార్యవర్గంతో అనుసంధానించడానికి ఒక వారధిగా పనిచేసే అవ కాశం కలిగిందన్నారు. అనంతరం పలువురు పుర ప్రముఖులు, సహచర డాక్టర్లు ఆయనని అభినందించారు. తన విజయానికి సహకరించిన ఐఎంఏ ప్రతినిధులందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు




# మహా ధర్నాకు చలో హైదరాబాద్ బయలుదేరిన కార్మికులు

**గోదావరిఖని, జనంసాక్షి :** సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మల్టీ ఫుల్ డేస్ మహాధర్నా జయప్రదం కోసం గోదావరిఖని నుండి బస్సులో బయలుదేరిన సింగరేణి కార్మికులు, ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అక్టోబర్ 25, 26 రెండు రోజులు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాష్ట్రంలోని వివిధ రంగాల కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహా ధర్నాకు వెళ్తున్నామన్నారు అన్నారు, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, సింగరేణి సంస్థకు బకాయి పడ్డ 56 వేల కోట్లు చెల్లించాలని, కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం నెలకు 42 వేల రూపాయలుగా నిర్ణయించాలని, కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, 2వ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, అప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న డీఏలు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు, స్కీమ్ వర్కర్స్ కు, స్థానిక సంస్థల కార్మికులకు వర్తింపచేయాలని, గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు, అక్టోబర్ 25న ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, కార్మికులు పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, అక్టోబర్ 26న రాష్ట్ర రాష్ట్రవ్యాప్త యూనియన్లు, స్కీం వర్కర్స్, స్థానిక సంస్థల కార్మికులు, అసంఘటితరంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎన్టీపీసీ కార్మికుల నాయకులు మంద నరసింహారావు, అల్లి రాజేందర్, మెండె శ్రీనివాస్, వంగల శివారాంరెడ్డి, నవీన్, కుంట ప్రవీణ్, కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్నినోపై ప్రతిపక్షాల రాద్ధాంతం సిగ్గుచేటు

## ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్,అక్టోబర్ 25(జనంసాక్షి) :** ఎల్ నినో ప్రభావంపై ప్రతిపక్షాలు బి ఆర్ఎస్, బిజెపి పార్టీలు అధికార పార్టీపై రాద్ధాంతం చేయడం సిగ్గుచేటని, ప్రతిపక్ష పాత్ర పోషించడంలో రెండు పార్టీలు వైఫల్యం చెందాయని,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నేత అంతటి అన్నయ్య గౌడ్ ధ్వజమెత్తారు. ఆదివారం 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, 80 దేశాలలో లెనినో ప్రభావం ఎక్కువగా ఉందని, అందులో భారతదేశం ఒకటని తెలిపారు. ఎల్ ని నో ప్రభావం పై ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తగిన సూచనలు చేయలే తప్పా, ప్రజలను రెచ్చగొట్టడం సరికాదని సూచించారు. దేశ ప్రజలందరూ ఎల్ ని నో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలని,



ముఖ్యంగా భారతదేశ ప్రజలు త్రాగునీరు కరెంటు పై తగు జాగ్రత్తలు తీసుకొని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇష్టం వచ్చినట్లు ఎక్కువగా కరెంటును వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. రైతాంగం ముఖ్యంగా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని అన్నయ్య గౌడ్ సూచించారు. ఎల్నినో ప్రభావంపై సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తున్నారని స్పష్టం చేశారు.

రైతాంగం నష్టపోకుండా రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముందు చూపుతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు చివరి తడి సాగునీటిని ఎస్సారెస్పీ ద్వారా అందించి రైతుల ఒక గుంట నష్టం జరగకుండా చర్యలు చేపట్టారని తెలిపారు. సంబంధిత వ్యవసాయ అధికారులు ఎల్నినో ప్రభావం పై రైతులకు సూచనలు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. రైతులు ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరువు ఏర్పడిందని అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నయ్య గౌడ్ స్పష్టం చేశారు.

# గట్టేపల్లి హనుమాన్ ఆలయానికి బోర్‌వెల్ ఏర్పాటు

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిధుల నుంచి రెండు లక్షల మంజూరు

**సుల్తానాబాద్,అక్టోబర్ 25(జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఎంపీ నిధుల నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల వ్యయంతో సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయానికి ఏర్పాటు చేసిన బోర్‌వెల్ మోటార్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు, దేవాలయ అవసరాలకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ బోర్‌వెల్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. హనుమాన్ దేవాలయానికి నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ నిధుల నుంచి 2లక్షలు మంజూరు కావడంతో బోర్‌వెల్ మోటార్‌ను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. దీంతో ఆలయ అవసరాలకు నీటి సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్, గట్టేపల్లి గ్రామ సర్పంచ్ గుండేటి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూల సత్యం, మత్స్య పారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షుడు బలవేణి వీరస్వామి, ఈర్ల రమేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. హనుమాన్ దేవాలయానికి బోర్‌వెల్ మోటార్ మంజూరు చేసిన గడ్డం వంశీకృష్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్‌కు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు సహకరించిన వారందరికీ